క్లుప్తంగా

వేడుకగా ఊంజల్‌సేవ



బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. అభిషేక పూజల అనంతరం సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు ఊంజల్‌సేవను వేడుకగా నిర్వహించారు. భక్తులు వీక్షించి తరించారు.

పెద్దిరెడ్డిని ఎదుర్కొలేకనే దుశ్చర్య

కేవీబీపురం: పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక చంద్రబాబునాయుడు అల్లర్లకు తెరలేపారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర హిస్టరీ అకడామి డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య పేర్కొన్నారు. పుంగనూరు, అంగళ్లల్లో తెలుగుదేశం మూకలు సృష్టించిన అల్లర్లను ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాదరణ కరువవడంతో చంద్రబాబు తమ పార్టీ శ్రేణులపై చూపించాల్సిన కోపాన్ని అల్లర్ల రూపంలో పోలీసులపై, వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై చూపించారని ఆరోపించారు. పెద్దిరెడ్డి ప్రజాదరణతో కుప్పంలో కూడా ఓటమి తప్పదన్న భయంతో చంద్రబాబు ఇలాంటి దుశ్చర్యలకు తెరతీశారని ఆరోపించారు. చంద్రబాబు ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా ఈ సారి కుప్పంలో వైఎస్‌ఆర్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. పార్టీ ముఖ్య నేతలు నందకుమార్, మూర్తి సుబ్బన్న, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు రామ్మోహన్ వర్మ, హరిబాబు, అరుల్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



జ్ఞాపికలను అందజేస్తున్న అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని శ్రీకాళహస్తీశ్వరాలయం పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. నాగమల్లి కృష్ణమూర్తిఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నాగమల్లి రాజశేఖర్ పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేమన, సుమతి శతక పద్య పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు జ్ఞానప్ప, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏర్పేడు: తల్లిపాలు అమృతంతో సమానమని సీహెచ్ ఓ శివరామ్ రాజు అన్నారు. శనివారం పంచాయతీలో ని అశోక్‌నగర్, మడిబాకలో సర్పంచ్ చెంగల్‌రాజు ఆ ధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఆయ న మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు ఇకపై ఇంటి వద్దకే అందజేస్తారని తెలిపారు. ఏఎన్‌ఎం రీటా, అంగన్‌వాడీ కార్యకర్త కిరణ్మయి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలే మొదటి టీకా




కిట్లు అందజేస్తున్న గవర్ల క్రిష్ణయ్య

కేవీబీపురం: పుట్టినబిడ్డకు పట్టించే తల్లిపాలు మొదటి టీకాతో సమానమని ఎంపీడీవో రామచంద్ర అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఐసీడీఎస్, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందించారు. ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఇక నుంచి నేరుగా ఇంటికే అందజేస్తారని తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని, తల్లులు తప్పని సరిగా బిడ్డలకు పాలు తాగించాలని ప్రజా ప్రగతి ట్రస్టు మండల కో ఆర్డినేటర్ సుబ్రమణ్యం తెలిపారు. శనివారం మండలంలోని లక్ష్మీపురం ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రజాప్రగతి ట్రస్టు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తల్లి పాలపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. తల్లి ఆహారంలో అయోడిన్ ప్రాముఖ్యతను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు.

ఘనంగా గ్రామోత్సవం



పుత్తూరు రూరల్: అప్పలాయగుంటలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం వైభవంగా జరిగింది. వేకువజామున సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామిని సుందరంగా అలంకరించి ఊయలలో కొలువుదీర్చారు. భక్తి సంకీర్తనల నడుమ ఊంజల్ సేవ కనుల పండువగా జరిగింది. అనంతరం శ్రీవారు ఉభయ దేవేరీలతో కలిసి తిరుచ్చి వాహనంపై కొలువుదీరారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో విహరించారు.

టీడీపీ దౌర్జన్యకాండపై నిరసన

నారాయణవనం: సీఎం జగనన్నపాలనలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నారని ప్రశాంతతకు భంగం కల్పిస్తే వారే చంద్రబాబుకు బుద్ధి చెబుతారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పుంగనూరు ఘటనలను నిరసిస్తూ శనివారం సాయంత్రం నారాయణవనంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఆయన పార్టీ నాయకులతో కలసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి మహా పాదయాత్రను కూడా ప్రశాంత వాతావరణంలో కొనసాగించారని గుర్తు చేశారు. ఎక్కడా ఏచిన్న గొడవలు కూడా రాలేదన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకొంటూ అధికారం కోసం చంద్రబాబు అడ్డదార్లు తొక్కుతూ తన పార్టీ శ్రేణులను రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. పోలీసులపై దాడి చేయించడం ఎంత వరకు న్యాయమన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేనందునే ఉన్మాదిలాగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎంపీపీ దివాకర్ రెడ్డి, పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఏకాబరం, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ చైర్మన్ బాబు, డీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణవనంలో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నాయకులు

ప్రజలే బుద్ధి చెబుతారు

నాగలాపురం: పుంగనూరు, అంగళ్లలో టీడీపీ మూకల దౌర్జన్యకాండలను నిరసిస్తూ శనివారం నాగలాపురంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. డౌన్‌డౌన్ చంద్రబాబు అంటూ నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు మాట్లాడుతూ చంద్రబాబు వయసు మీరుతున్నకొద్దీ మతిభ్రమించి పార్టీ శ్రేణులను అల్లర్లకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. పుంగనూరు నియోజకవర్గ ప్రజల్లో మంత్రి పెద్దిరెడ్డికి వస్తున్న పేరును ఓర్వలేక, తమ పార్టీ పూర్తిగా భూస్థాపితమవుతుందనే అక్కసుతో దౌర్జన్యాలకు తెరతీశారని మండిపడ్డారు. ప్రతి రక్తపుబొట్టుకు చంద్రబాబు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులపై దాడులకు దిగిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ చిన్నదొరై, సచివాలయ కన్వీనర్ మోహన్ మొదలియార్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఎల్.సురేష్, నాయకులు రాజమాణిక్యం, సురేష్, ఎంపీపీ జాయిస్ దానవేలు, సోషల్ మీడియా ప్రతినిధి ఈశ్వర్, వైస్ సర్పంచ్ సునీత, పళ్లికొండేశ్వరస్వామి ఆలయ మెంబర్ ఆనంద్, ఎంపీటీసీ సభ్యుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

బుచ్చినాయుడుకండ్రిగ: పుంగనూరు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎదుర్కోలేక వీధి గుండాలా దౌర్జన్యాలకు పురికొలిపిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును అరెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనరు వేలూరురాజేష్ డిమాండ్ చేశారు. టీడీపీ దౌర్జన్యాలను నిరసిస్తూ శనివారం బుచ్చినాయుడుకండ్రిగలో రాస్తారోకో నిర్వహించి, చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనలను ఎవరూ అడ్డుకోకపోయినా రెచ్చగొడుతూ హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రశాంతమైన చిత్తూరు జిల్లాలో గందరగోళం సృష్టించాలన్నదే చంద్రబాబు దురాలోచన న్నారు. నాయకులు జొన్నలగోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, ఉగ్గుమూడిగురునాథం, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య, ప్రసాద్‌పాల్, ఎఎంసీ డైరెక్టర్ కోటేశ్వరరావు, జయచంద్ర నాయుడు, గిరి, గురప్పనాయుడు, మునిరాజా, హేమంత్, యుగంధర్‌రెడ్డి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోల్పోతున్నామనే దాడులు

సత్యవేడు: అంగళ్లలో టీడీపీ దాడులు అనైతికమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏపీఎం మునిశేఖర్ రెడ్డి, జేబీమునిరత్నం, పిచ్చాటూరు మండల కన్వీనర్ హరిచంద్రారెడ్డి అన్నారు. దాడులను నిరసిస్తూ శనివారం సాయంత్రం సత్యవేడు మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్ల పల్లె నియోజవర్గంలో టీడీపీ ఉనికి కోల్పోతున్న సమయంలో ఆ పార్టీశ్రేణులతో దాడులకు తెగబడడం సమంజసం కాదన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 సీఎం అని గొప్పలు చెప్పుకొనే ఆయన ప్రజలను విచ్ఛిన్నం చేసేందుకు, వర్గాలు, కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. పెద్ది రెడ్డిని, ఆయన కుటుంబాన్ని దూషించినంత మాత్రాన ప్రజల్లో సానుభూతి పెరిగదని పేర్కొన్నారు. పార్టీ కార్మిక విభాగం కార్యదర్శి రవీంద్రరెడ్డి, వరదయ్యపాళెం మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఆయల కమిటీ సభ్యుడు మల్లికార్జునరెడ్డి, జిల్లా సెక్రటరీ గోపాల్ రెడ్డి(బుచ్చినాయుడుకండ్రిగ), పట్టణ అధ్యక్షుడు మునికృష్ణ, శివ(వరదయ్యపాళెం), రవిరెడ్డి(బుచ్చినాయుడుకండ్రిగ), తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో ధర్నా

పిచ్చాటూరు: పుంగనూరులో పోలీసులపై టీడీపీ అల్లరిమూకలు చేసిన దాడులను ఖండిస్తూ శనివారం పిచ్చాటూరులో వైఎస్సార్ సీపీ నాయకులు నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ శుక్రవారం పుంగనూరు, అంగళ్లలో టీడీపీ అధినేత ఆదేశానుసారం రౌడీల్లా ప్రవర్తించి పోలీసులపై భౌతిక దాడులకు దిగడం, పోలీస్ వాహనాలను దగ్ధం చేయడం హేయమైన చర్య అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, నాయకులు మోహన్, చలపతిరాజు, ఆర్ముగం రెడ్డి, సూరిబాబు రెడ్డి, సుబ్రమణ్యం, విశ్వనాథం, చంద్రన్, శరత్ తదితరులు పాల్గొనారు.



నాగలాపురం : వైఎస్సార్ సీపీ నాయకుల ధర్నా





సత్యవేడులో ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, పిచ్చాటూరులో నిరసన

పార్టీలో చేర్చుకున్నారు..
పక్కన పెట్టేశారు..!



బొజ్జల సుధీర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కనిపించని ఎస్సీవీ నాయుడు ఫొటో



అధినేత పట్టించుకోకపోవడంతో వాహనంలో దిగాలుగా కూర్చొన్న ఎస్సీవీ నాయుడు

- శ్రీకాళహస్తి సభలో మాజీ ఎమ్మెల్యేలను పట్టించుకోని చంద్రబాబు
- ఒక మాజీ ఎమ్మెల్యేను వాహనం ఎక్కించని వైనం
- బొజ్జల కుటుంబంపై పొగడ్తలు

రేణిగుంట: వైఎస్సార్ సీపీని వీడి పచ్చకండువా కప్పుకున్న ఆ మాజీలు భంగపాటుకు గురయ్యేందుకు ఎంతో కాలం పట్టలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో శ్రీకాళహస్తిలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ మునిరామయ్యకు కళ్లు బైర్లు కమ్మేరీతిలో అధినేత పూర్తిగా విస్మరించడం వారికి, వారి అనుచరులకు వెక్కిళ్లు తెప్పించాయి. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పార్టీలో చేరినప్పటి నుంచి ఎస్సీవీ నాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డికి మధ్య వైరం నడుస్తూనే ఉంది. ఈ వ్యవహారం అధినేత వరకు వెళ్లింది. చంద్రబాబు పర్యటన సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎస్సీవీ నాయుడు వేర్వేరుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఒకరి ఫ్లెక్సీలో మరొకరి ఫోటో లేకుండా వైరాన్ని బాహాటంగానే ప్రదర్శించారు. ఓపెన్‌టాప్ వాహనంలో చంద్రబాబు పక్కన అంతా తానై బొజ్జల సుధీర్ రెడ్డి వ్యవహరించగా, అదే వాహనంలో వెనుక ఓ మూల ఎస్సీవీ నాయుడు ముభావంగా కనిపించడం ఆయన అనుచరులకు మింగుడు పడలేదు. బీసీ సామాజికవర్గానికి చెందిన మరో మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్యను సెక్యూరిటీ సిబ్బంది వాహనంలో ఎక్కేందుకు కూడా అనుమతించలేదు. అధినేత దాదాపు రెండు గంటలు సుదీర్ఘంగా ప్రసంగించి ఆయన పేరే పిలవకపోవడంపై ఆ సామాజికవర్గానికి చెందిన ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉంటే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆయన తల్లి బృందమ్మ, సతీమణి రిషితారెడ్డి చంద్రబాబు పక్కనే ఆద్యంతం నిల్చొని ఉండడం, వారి కుటుంబం గురించి చంద్రబాబు పదే పదే పొగడడంతో బొజ్జల కుటుంబానికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వబోతున్నారని అధినేత చెప్పకనే చెప్పినట్లు అక్కడికి వచ్చిన వారంతా చర్చించుకున్నారు.

జన సమీకరణకే కాలయాపన

శ్రీకాళహస్తిలో శనివారం ఉదయం పర్యటించాల్సిన చంద్రబాబు జన సమీకరణ కోసం రేణిగుంటలోనే సాయంత్రం వరకు కాలయాపన చేశారు. ప్రజల్లో స్పందన కరువు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి జన సమీకరణ కోసం నానా తంటాలు పడ్డారు. మనిషికి రూ.200 నుంచి రూ.400 వరకు ముట్టజెప్పి జనాన్ని పిలిపించుకున్నారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు పంపించి కూలీ పనులు చేసుకునే వారందరినీ ట్రాక్టర్ ఎక్కమని ప్రాధేయపడినట్లు సమాచారం. మీకు వచ్చే కూలీడబ్బు తామే చెల్లిస్తామని, అదనంగా మద్యం, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేసి జనాన్ని తీసుకొచ్చుకున్నారు. వారికిచ్చిన డబ్బుల పంపిణీలోనూ తేడా రావడంతో కొందరు అక్కడే ఆగ్రహం వ్యక్తం చేస్తూ బొజ్జల సుధీర్‌రెడ్డిని శాపనార్థాలు పెట్టారు.

అభ్యర్థిని ప్రకటించని చంద్రబాబు

శ్రీకాళహస్తి మూడుముక్కలాటలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన కాళహస్తి టీడీపీ శ్రేణులకు ఉత్కంఠ తప్పలేదు. బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, మునిరామయ్య ఎవరో ఒకరిని ప్రకటిస్తారని టీడీపీ శ్రేణులు భావించాయి. అయితే బొజ్జల సుధీర్ రెడ్డి చంద్రబాబును ఎంత పొగిడినా సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నారే తప్ప.. అభ్యర్థి అని ప్రకటించకపోవడం గమనార్హం.

వైఎస్సార్ పోషణతో సంపూర్ణ ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: బాలింతలు, గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తోందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక సారకాయలస్వామి కల్యాణ మండపం వైఎస్సార్ పోషణ టేక్ హోమ్ కిట్లను బాలింతలకు, గర్భిణులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం జగనన్న అత్యున్నత పోషకాలతో కూడిన ఆహారాన్ని అందివ్వడానికి చర్యలు తీసుకున్నారని అన్నారు. పోషక విలువలున్న టేక్ హోమ్ కిట్లు గర్భిణులకు, బాలింతల ఇళ్లకే అందుతాయని పేర్కొన్నారు. . ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేసుకోవాలని తెలిపారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్, ఏపీఎం మమత, కార్యదర్శి షణ్ముగం, ఐసీడీఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పౌష్టికాహారం

బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు శనివారం వైఎస్సార్ పౌష్టికాహార కిట్లను సర్పంచ్ జొన్నల రమణమ్మ పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు జొన్నల గోపాల్‌రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేంద్ర, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని పాయ్యదళితవాడకు చెందిన కట్ట వీరస్వామి(50) కుటుంబానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు ఆర్థిక సాయం చేశారు. వీరాస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. దహన క్రియలకురూ.5 వేలు వాసుదేవనాయుడు సాయం చేశారు.


విద్యార్థి అదృశ్యం



చరణ్ (ఫైల్)

ఏర్పేడు: మండలంలోని నాగంపల్లి ఎస్ఓఎస్ బాలల గ్రామంలో ఓ విద్యార్థి అదృశ్యంపై శనివారం ఫిర్యాదు అందినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపారు. ఆయన కథనం.. మండలంలోని సదాశివపురం గ్రామానికి చెందిన చరణ్(14) ఎస్‌ఓఎస్ బాలల గ్రామంలో ఉంటూ ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో గత నెల 28వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు విద్యార్థి ఎలాంటి సమాచారం లేకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి బంధువుల వెదికినా కనిపించక పోవడంతో ఎస్‌ఓఎస్ అధికారి పరేష్ బద్యాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విద్యార్థి కాంప్లెక్షన్ నలుపు రంగు కలిగి లేత ఆకుపచ్చ టీ–షర్ట్, బ్లూ రంగు ప్యాంట్ ధరించి, 162 సెంటీమీటర్లు ఎత్తు ఉంటాడని, ఆచూకీ తెలిసిన వ్యక్తులు 9440900729 ఫోన్ నంబరుకు సమాచారం అందించాలని సీఐ కోరారు.

డిగ్రీ కళాశాలకు నీటి వసతి



స్కూల్ చైర్మన్ కె.చంద్రశేఖర్ రెడ్డి, అసోషియేషన్ అధ్యక్షుడు మార్విన్ అన్బు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సత్యవేడు: మండల పరిధిలోని గ్రామీణ క్రిస్టియన్ లెపర్స్ సంక్షేమ అసోషియేషన్ ఆధ్వర్యంలో సత్యవేడు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నీటి వసతిని (1000లీటర్లు మినరల్ వాటర్ యూనిట్)ను కల్పించింది. జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి శనివారం నీటి వసతిని, మరుగుదొడ్ల సౌకర్యాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ సురేష్‌బాబు, మాస్టర్

ఆగమోక్తంగా సంకట చతుర్థి



గణపతి హోమం నిర్వహిస్తున్న వేదపండితులు



పురవీధుల్లో ఊరేగుతున్న శ్రీవళ్లీ దేవసేన సమేత కుమారస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజిఅంజి వినాయకస్వామి సన్నిధిలో శనివారం సంకట చతుర్థి పూజలు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ పూజల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆర్జిత సేవగా తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం స్వామివారి సన్నిధిలో అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించి విశేషంగా అలంకరించారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పెద్దసంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు.

కుమారస్వామికి శూలం బహూకరణ

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామి ఆలయానికి శనివారం పట్టణంలోని బహదూరుపేటకు చెందిన మోహన్ రూ.15వేలు విలువ జేసే శూలాన్ని కానుకగా అందజేశారు. ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా ధ్వజారోహణం



శూలం అందజేస్తున్న మోహన్

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగ్రాయ స్వామి సన్నిధి వద్ద శనివారం ధ్వజారోహణం పూజలను వైభవంగా నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేక, హోమపూజలు జరిపించారు. చెంగ్రాయస్వామి వద్ద స్వామివారి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ఆలయ ప్రధానార్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, హోమ పూజలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ పూజలను చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- అంకితభావంతో పనిచేద్దాం
- గృహనిర్మాణాలు ఓ యజ్ఞం
- పనుల్లో పురోగతి చూపండి
- శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి సమీక్షలో అధికారులు, నేతలు





మాట్లాడుతున్న డెప్యూటీ సీఎం నారాయణస్వామి, పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆదిమూలం

తిరుపతి అర్బన్: జిల్లాలో బాగా వెనుకబడిన నియోజకవర్గమైన సత్యవేడుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్డీవోలు చంద్రముని, రామారావు, జిల్లా, డివిజన్, మండల అధికారులు పాల్గొన్నారు. డెప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజాసేవలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలనీ, ప్రజా ప్రతినిధులు సూచించిన అంశాలకు ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సమస్యలను వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎమ్మెల్యే విన్నవించిన సమస్యలు..

- కేవీబీపురం మండలం ఎగువపూడి వద్ద లోలెవెల్ కాజ్‌వే నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.
- నాగలాపురం నుంచి చిన్న పాండూరు రహదారి వెడల్పుతోపాటు మరమ్మత్తులు చేపట్టాలి
- నారాయణవనం, నాగలాపురం, సత్యవేడు తహశీల్దార్ కార్యాలయాల కొత్త భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.
- సీజేఎఫ్ఎస్ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వాలి. పంచాయతీ రాజ్ రోడ్లు, బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.
- హౌసింగ్‌కు సంబంధించిన కీలగరం, కాసిమిట్ట, వరదయ్యపాళెం లేఅవుట్ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి.
- కేవీబీపురం, నాగలాపురం, సత్యవేడు మండలాలలో పట్టాలకు సంబంధించి అటవీ సమస్యలు పరిష్కరించాలి.
- కొత్తగా మంజూరు చేసిన జూనియర్ కళాశాలలకు హాస్టల్ సదుపాయం కల్పించాలి. డిగ్రీ కళాశాల మరమ్మతులకు నిధుల మంజూరు చేయాలి.

సొంతింటి కల సాకారం చేద్దాం

తిరుపతి అర్బన్: పేదల సొంతింటి కల సాకారం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అధికారులు కలసికట్టుగా ఇళ్ల పూర్తి చేయాలని డెప్యూటీ సీఎం, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కే.నారాయణస్వామి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ హౌసింగ్ నిర్మాణాలను అధికారులు ఓ యజ్ఞంలా భావించి పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ సమయంలో ఓ ఉద్యోగి దొంగ ఇంటి పట్టాలను సృష్టించారని.. ఆ ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి ప్రముఖ పర్యాటక కేంద్రం నేపథ్యంలో తుడా నేతృత్వంలో గ్రీనరీ ఏర్పాటు చే యాలన్నారు. రేషన్ ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పారు. ప్రతివారం ప్రభుత్వాస్పత్రిలో కంటి పరీక్షలు నిర్వహించాలని, జగనన్న లేఅవుట్లో విద్యుత్ తీగలు సరిచే యాలని, తూకివాకం డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణలపై పురోగతి చూపాల అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మండల స్థాయిలోనే అధికారులు స్థానిక సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ఆర్డీఓ రామారావు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.